TELTEL/2023/87917
జనంవెలుగు
www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను
జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను
ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి
9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 02 సంచిక : 351 మంగళవారం 11 - 03 - 2025 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజీలు : 8 వెల : 6 /-

# క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి**

**పబ్లిక్ సర్వెంట్స్ ప్రీమియర్ లీగ్-2025" క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**



**జనంవెలుగు, హైదరాబాద్, మార్చి 10:-** "పబ్లిక్ సర్వెంట్స్ ప్రీమియర్ లీగ్-2025" క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) మరియు ఢిల్లీలో తెలంగాణా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి శ్రీ ఏపీ జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణా ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ మరియు జి.ఎస్.టీ డిపార్ట్ మెంట్ మధ్య ప్రారంభ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించి,క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ ఏపీ. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామస్థాయి నుండి ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీయడం జరుగుతుందన్నారు. క్రీడల అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గత ఏడాది కాలంలోనే క్రీడల్లో విప్లవాత్మకమైన మార్పులు సాధించిన తెలంగాణ రాష్ట్రం రానున్న రోజుల్లో మరింత క్రీడాభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కమిషనర్ ధనలక్ష్మి, ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ డీజీకే పావని, డాక్టర్ హరికృష్ణ డాక్టర్ మీరా, టోర్నమెంట్ ఆర్గనైజర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు: హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**జనం వెలుగు, హైదరాబాద్, మార్చి 10:-** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ. నామినేషన్ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.

**కాంగ్రెస్ కు మద్దతు పలికిన ఎంఐఎం**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ నేడు పూర్తి కానుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం నామినేషన్లు దాఖలు చేయగా, ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ నుండి అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసారు.

ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది ఎంఐఎం పార్టీ. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లకు మద్దతుగా ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి నలుగురు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి మాత్రమే పోటీలో ఉండటంతో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయ కేతనం ఎగరేసిన సంగతి తెలిసిందే.

## 15 నెలల్లో లక్షా 50 వేల కోట్ల అప్పు చేసిన కాంగ్రెసు బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత




**జనం వెలుగు, ఆర్మూర్:-** కాంగ్రెసు సిఎం తెలంగాణ ప్రజల కోసం 15 మాసాలలో ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలను అప్పు చేసిందని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ భవనంలో సోమవారం విలేఖరు లతో ఆమె మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసిఆర్ పది సంవత్సరాల కాలంలో 50 లక్షల రూపాయల అప్పు చేస్తే ఈ కాంగ్రెసు ప్రభుత్వం 15 నెలల్లో లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసిన ఘనత సిఎం రేవంత్ కే దక్కుతుందని వ్యంగ్యంగా ఆమె విమర్శించారు. చేసిన అప్పులు, ఖర్చులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 500 కోట్ల రూపాయలను మౌళిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయలేక పోతున్నామని, రాష్ట్రానికి 5500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆదాయం రావడం లేదని అబద్ధాలు చెప్పారని ఆమె అన్నారు. రాష్ట్రానికి నెలకు 18 వేల కోట్ల వస్తున్నాయని అందులో నుండి 6000 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని అందులో సుమారు 12000 కోట్ల రూపాయలు మిగులు తున్నాయని ఆమె వెల్లడించారు. సగటున సుమారు 3000 వేల కోట్ల మూల ధనాన్ని వ్యయం చేస్తున్నారని కాని సిఎం అందుకు విరుద్ధంగా ప్రకటనలను ఇస్తున్నారని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక తప్పించుకోవడానికే సిఎం దొంగ నాటకాలాడుతున్నాడని ఆమె ఆరోపించారు. కాగా కేసిఆర్ లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చారని బద్నాం చేస్తున్నారని, కేసిఆర్ చేసిన అప్పుకు ప్రతి పైసాకు లెక్క చెప్తామని, మీరు చేసిన లక్ష 50 వేల కోట్ల రూపాయల అప్పుకు లెక్క చెప్తారా అని ఆమె ప్రశ్నించారు. పదేళ్ళలో కేసిఆర్ 4 లక్షల 30 వేల కోట్ల అప్పు తెచ్చారని అంతకు రెట్టింపు అభివృద్ధి ఆయన చేశాడని ఆమె వివరించారు.

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారు: కేటీఆర్



**జనంవెలుగు, హైదరాబాద్:-** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హజరవుతరాని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. కేసీఆర్ స్థాయి వేరు. ఆయన స్థాయికి కాంగ్రెస్ నేతలు సరిపోరు. వాళ్లు మాట్లాడే పిచ్చి మాటలు, పనికి మాలిన మాటలు వినకూడదనేది ఆయన ఆలోచన. మోడీ మంచోడు అనకపోతే జైల్లో వేస్తాడు. కిషన్ రెడ్డి ఆ పని చేయలేడు కదా ఆయన నిస్సహాయుడు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కోసం ముందు పడి కృషి చేసింది మేము, కానీ వాళ్ళు పేరు పెట్టుకుంటున్నారు. రేవంత్ రెడ్డి వెనక నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారు. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. టీడీఆర్ ఎక్కడెక్కడ ఉన్నయో ఆయన చుట్టూ ఉన్న నలుగురు బ్రోకర్లు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. వందల వేల కోట్ల కుంభకోణానికి నలుగురు బ్రోకర్లతో సీఎం రేవంత్ రెడ్డి తిరుగుతున్నారు. శ్రవణ్ ను 2023 లో నామినేట్ చేశాం.. అప్పుడు బీజేపీ ఆపింది. అందుకే కేసిఆర్ మళ్ళీ గుర్తించి అవకాశం ఇచ్చారు. రేవంత్ రెడ్డి మాట ఢిల్లీ లో నడవటం లేదు. కాంగ్రెస్లో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు. అందుకే ఆయనది నడవటం లేదు. ఎక్కే విమానం దిగె విమానం తప్ప చేసేది ఏమీ లేదు రేవంత్ రెడ్డి. ఈ కార్ రేసు కేసులో మళ్ళీ నోటీసులు ఇస్తారు. 16 బడ్జెట్ పెట్టీ, 17 నోటీసులు ఇచ్చి మళ్ళీ పిలుస్తారు. ప్రతి బడ్జెట్లో ఇది ఉండేదే. ఇది ముమ్మాటికీ లొట్టపీసు కేసని అన్నారు. ఈ కార్ రేస్ కేసు వల్ల ఏం లాభం జరిగిందో నేను చెప్తా. 200 కోట్లు పెట్టీ ప్రపంచ సుందరి పోటీలు పెడుతున్నారు. దీనివల్ల లాభం ఏంటి.. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడుతానంటున్నాడు దానికి లక్ష కోట్లు కావాలని అన్నారు.

## "నిన్నే నమ్ముకున్న పరమశివుడా" వీడియో సాంగ్ ఆవిష్కరణ



**జనంవెలుగు, ఆర్మూర్, మార్చి 11:** ప్రముఖ రచయిత, దర్శకుడు కొండవీటి శ్యామ్ ప్రసాద్ రచనలో రూపొందిన "నిన్నే నమ్ముకున్న పరమశివుడా" వీడియో సాంగ్ను కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ సోమవారం సిద్దుల గుట్టపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరమ శివునిపై పాట రావడం ఒక అద్భుతమైతే, ట్రాన్స్ జెండర్ జీవిత ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని ఈ పాట రూపొందించడం విశేషమని అభిప్రాయపడ్డారు. ట్రాన్స్ జెండర్ వ్యక్తి సమాజంలో ఎదుర్కొంటున్న అవహేళన, కష్టాలను సున్నితంగా ప్రస్తావిస్తూ, పరమశివుడిని ప్రశ్నించేలా పాటను రూపొందించిన ఆశ్రిత ఆడియో & వీడియో టీమ్ను అభినందించారు. ఈ తరహా భావోద్వేగభరితమైన పాటలు మరింత రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రచయిత కొండవీటి శ్యామ్ ప్రసాద్, గాయకులు సమత, ప్రధాన పాత్రధారి నైనా (ట్రాన్స్ జెండర్), నటీనటులు సుంకం రాజేశ్వర్, బెజ్జారపు హారిక, మోనా, అశ్విత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ లిక్కి శంకర్, కొంతం మురళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎట్టం జీవన్, బీసీ డివిజన్ అధ్యక్షుడు సురేష్ రుక్మాజి, అంకాపూర్ మాజీ ఎంపిటిసి చిన్న గంగారెడ్డి, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి వెల్పుల సతీష్ (బబ్లు), ఆలయ కమిటీ సభ్యులు బి. సుమన్, చరణ్ రెడ్డి, కొడిగెల మల్లయ్య, జిమ్మీ రవి, బట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 12 నుంచి బడ్జెట్ సమావేశాలు మొదలు

**జనంవెలుగు, హైదరాబాద్, మార్చి 10:-** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈనెల 11న మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్లో జరగనున్న సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాలేదు. గత బడ్జెట్ ప్రవేశ పెట్టిన రోజు అసెంబ్లీకి హాజరై ఆ తర్వాత మళ్లీ అడుగుపెట్టలేదు. ఈ నెల 12 నుంచి జరగనున్న బడ్జెట్ సమావేశాలకు మాత్రం హాజరుకావాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలకు తెలియజేసినట్లు సమాచారం. పార్టీ శాసనసభ పక్ష సమావేశాన్ని హైదరాబాద్లో నిర్వహించనున్నట్లు ప్రకటన రావడంతో కేసీఆర్ అసెంబ్లీకి రావడం ఖాయమైనట్లేనని తెలుస్తోంది. ఒకవేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లోనే శాసనసభా పక్ష సమావేశం జరిగేదని పార్టీ నేతలు చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకే కేసీఆర్ హైదరాబాద్ వస్తున్నారని.. అందుకే ఇక్కడే పార్టీ ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ను ఎండగడుతారని చర్చ సాగుతోంది.12వ తేదీ నుంచి మొదల్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు జరిగే అవకాశం ఉంది. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరుసటి రోజు రెండు సభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలుపుతారు. కానీ, బడ్జెట్ ఏ రోజు ప్రవేశ పెడుతారు, పద్దులపై ఎన్ని రోజులు చర్చిస్తారు అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

## పోలీసుల వలలో నకిలీ డీఎస్పీ

**జనంవెలుగు, సూర్యాపేట:-** ఉద్యోగాలు ఇప్పిస్తానని యువతనుంచి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డీఎస్పిని పోలీసులు అరెస్టు చేసారు. నిందితునుంచి 18 లక్షల నగదు, ఒక కారు, పోలీస్ యూనిఫాం, 2 డమ్మీ మ్యాన్ ప్యాక్ లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ నరసింహా సోమవారం నాడు మీడియా సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. సోమవారం నాడు ఉదయం శ్రీ గ్రాండ్ హెూటల్ నందు ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉన్నాడు అనే హెూటల్ యాజమాన్యం సమాచారం ఇచ్చింది. పోలీసులు వెంటనే శ్రీ గ్రాండ్ హెూటల్ కి వెళ్ళి అక్కడ ఉన్న వ్యక్తిని అదుపు లోకి తీసుకుకన్నారు. అక్కడున్న ఒక బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారించారు. నిందితుడు బతుల శ్రీనివాస్ రావు (35) మట్టపల్లి గ్రామానికి చెందినవాడు. తనను తాను డీఎస్పీగా పరిచయం చేసుకొని అమాయకమైన నిరుద్యోగులకు పోలీస్ డిపార్ట్మెంట్ లో, సివిల్ సప్లయ్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వద్ద డబ్బులు తీసుకుంటున్నాడని గుర్తించారు. గతంలో ఇతని పై మటంపల్లి, రాజముండ్రి 2 టౌన్, నర్సరావపేట రూరల్, త్రిపురాంతకం, మెడికొండూరు. మార్కాపురం లలో కేసులు నమోదయ్యాయి. అదే విధంగా కోదాడలో ఒక అమ్మాయికి ఎస్సై ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద రూ. 36,00,000/- (ముప్పై ఆరు లక్షలు), మార్టూరు కి చెందిన వ్యక్తి వద్ద కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానని అతని వద్ద కొంత నగదు, గురజాలకి చెందిన వ్యక్తి వద్ద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నాడు.

# సీఎం రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం

**జనంవెలుగు, హైదరాబాద్:-** జాతీయ మీడియా ముందు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నాడని ఓయూ జేఏసి అధ్యక్షుడు ఎల్చల దత్తాత్రేయ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన వ్యక్తం చేసి సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. రంగంలోకి దిగిన పోలీసులు దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ జాతీయ మీడియా ముందు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ దివాలా తీసింది అని తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరచడమే అని ధ్వజమెత్తారు. తక్షణమే రేవంత్ రెడ్డి ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఉన్న ఆర్థిక వనరుల మీద తెలంగాణకు వచ్చే రాబడుల మీద సరైన అవగాహన లేదని వెంటనే అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.

## సామాజిక న్యాయం కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్..

**ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**




**హైదరాబాద్, మార్చి 10:-** కులఘనన చేసినా, ఎస్సీ వర్గీకరణ చేసినా, పార్టీ, ప్రభుత్వ, చట్ట సభల్లో బీసీ, ఎస్సి, ఎస్టీ లకు పదవులు ఇచ్చినా అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భాకవం లో మేడియా తో మాట్లాడుతూ మొదట వచ్చిన ఎమ్మెల్సీలలో బిసి లకు రెండు ఒక మైనార్టీకి ఇచ్చామని తర్వాత 2 రాజ్యసభ సీట్లు వస్తే ఒక సీటు యువ బిసి నేత అనిల్ కుమార్ యాదవ్ ఇచ్చామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీలు అవకాశాలు వస్తే ఒక సీటు పొత్తు ధర్మంలో సీపీఐ కి ఇచ్చాము. వారు కూడా అక్కడ బిసి అభ్యర్థికి ఇవ్వడం హర్షించదగ్గ విషయంమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 3 వస్తే ఒక ఎస్టీ, ఒక ఎస్సీ, ఒక బిసి మహిళకు ఇచ్చాము. ముఖ్యమంత్రి రెడ్డికి అవకాశం వస్తే పీసీసీగా నాకు ఒక బిసి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చారు. ఏ అవకాశం వచ్చినా బిసి లకు ఎస్సి, ఎస్టీ లకు ప్రముఖ స్థానం ఇస్తూ కాంగ్రెస్ మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. అందుకే దేశంలో ఎక్కడా లేని విదంగా కుల ఘనన చేసి 56 శాతం బీసీ లు ఉన్నారని తేల్చి చెప్పాము. అసెంబ్లీలో బిల్లు పెట్టి తీర్మానం చేసి దేశ వ్యాప్తంగా బిసి కులఘనన అయ్యేలా పోరాటం చేస్తాం..సామాజిక న్యాయానికి తెలంగాణ ప్రభుత్వం రోల్ మాడల్ గా ఉంటుంది..కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతంలోనే సామాజిక న్యాయం ఉంటుందన్నారు.